# కమాన్...ఏడుద్దాం రండి!

విజయార్కె

### కమాన్ ఏడుద్దాం రండి!

నాన్‌స్టాప్‌గా, నేచురల్‌గా వెక్కి వెక్కి ఏడ్చే సత్తా మీలో ఉందా? ఇంట్లో భార్యలను, వీధిలో అమ్మాయిలను, కాలేజీల్లో విద్యార్థినులను, ఆఫీసుల్లో సబార్డినేట్స్‌ను, కొలీగ్స్‌ని ఏడిపించిన క్వాలిఫికేషన్ మీకు ఉందా? అయితే మీ కోసమే ఈ ప్రకటన. జనవరి ఆరున ఆకాంక్ష ఆడిటోరియమ్‌లో జరిగే 'కమాన్... ఏడుద్దాం రండి'' పోటీలో గ్లిసరిన్, ఉత్తుత్తి ఏడుపులు, ఉల్లిపాయలు నిషిద్ధం. బంపర్ విజేతకు 'మిస్ దక్షిణాఫ్రికా' చేతుల మీదుగా



బంగారు కిరీటం బహూకరణ.
పూర్తి వివరాలకు

విరజ

**92465-04115**

***

కేదారి ఏడుస్తున్నాడు. అది అట్లాంటి ఇట్లాంటి ఏడుపు కాదు. అతని ఏడుపులో డాల్బీ సిస్టమ్ మిక్సయి, స్టీరియో ఫోనిక్ సౌండ్ ఫిక్సయి ఉంది. అయితే ఎంత వెక్కివెక్కి ఏడ్చినా టీవీలో ప్రకటనల మధ్య వచ్చే సీరియల్‌లా కామెడీ తన్నుకొచ్చేసి నవ్వు వాంప్లై పోతోంది.

అటెండర్ మణి అయితే ఏకంగా కర్చీఫ్‌ని నోట్లో కుక్కుకొని మరీ ఏడుస్తున్నాడు. క్యాషియర్ కన్నన్ తన మదర్‌టంగ్‌లో ఏడ్వడానికి ట్రయ్ చేస్తున్నాడు.

ఈ చోద్యాన్ని చూస్తోన్న స్టెనో స్టెల్లా, టైపిస్ట్ కస్తూరి, క్లర్క్ కామేశ్వరీలు మాత్రం ముసిముసి నవ్వులు నవ్వుతున్నారు. ఇదిలా ఉంటే క్యాబిన్‌లో బాస్ బలవర్ధనం, అటూ ఇటూ కాలూ ప్లస్ వేలూ కాలిన పిల్లిలా పచార్లు చేస్తూ ఏడుస్తున్నాడు. టైని నోట్లో కుక్కుకుని ఏడుస్తున్నాడు. 'టై' విప్పేసి ఏడుస్తున్నాడు. సోఫాలో బోర్లా పడుకొని ఏడుస్తున్నాడు. అయినా ఏడుపు రావడం లేదు. నీరసం మాత్రం వస్తోంది. చివరాఖరి ప్రయత్నంగా స్టెనోని పిలిచి ఆమె ఒడిలో తలపెట్టి 'బా...' అంటూ ఏడ్చేసాడు. స్టెనో స్టెల్లా పుసిక్కున కిసిక్కున నవ్వింది.

బలవర్ధనం ఏడుపు ముఖంతో సీరియస్‌గా చూశాడు స్టెల్లా వైపు.

'నేనేడుపురాక ఏడుస్తుంటే నువ్వు ఏడ్వక నవ్వుతావా? ఇలా అయితే నీకు వడ్డాణం చేయించనంతే...''బుంగమూతిపెట్టి అన్నాడు.

''నీ బోడి వడ్డాణం ఎవడిక్కావాలి.. ఏదో నా అవసరాల కోసం భరిస్తున్నాను..'' అన్న లుక్కొక్కటి ఇచ్చి వెంటనే ఆ లుక్కుని కవర్ చేస్కొని...

'హదేంటి బాస్ హంత మాటన్నారు. మీ ఏడుపు నా ఏడుపు కాదా?' అంది ముక్కు చీది.

''నాకేడ్పు రావట్లేదు వా...'' అన్నాడు బాస్ బలవర్ధనం.

టేబుల్ మీద ఆవేళ్టి దినపత్రికలు ఉన్నాయి. ఫ్రంట్ పేజీలో ట్వంటీవన్ ఇంచెస్ టెలీ సైజులో బాక్స్‌కట్టీ మరీ కనిపిస్తోంది. ''కమాన్... ఏడుద్దాం రండి'' ప్రకటన. ఆ ప్రకటన చూసి అప్పటికే అర లీటరు చొంగ కార్చేసాడు బలవర్ధనం. ఆ మాట కొస్తే ఆ ఆఫీసులో మగస్టాఫ్ అంతా ఆ వేల్టి ప్రకటన ఉన్న పత్రికను ఒక్కొక్కరు రెండ్రెండు చొప్పున కొనుక్కున్నారు.

***

''వాట్టూడూ?'' తల గోక్కున్నాడు బాస్

ఈ చోద్యాన్ని చూస్తోన్న స్టెనో స్టెల్లా, టైపిస్ట్ కస్తూరి, క్లర్క్ కామేశ్వరీలు మాత్రం ముసిముసి నవ్వులు నవ్వుతున్నారు. ఇదిలా ఉంటే క్యాబిన్‌లో బాస్ బలవర్ధనం, అటూ ఇటూ కాలూ ప్లస్ వేలూ కాలిన పిల్లిలా పచార్లు చేస్తూ ఏడుస్తున్నాడు. టైని నోట్లో కుక్కుకుని ఏడుస్తున్నాడు. 'టై' విప్పేసి ఏడుస్తున్నాడు. సోఫాలో బోర్లా పడుకొని ఏడుస్తున్నాడు. అయినా ఏడుపు రావడం లేదు.


బలవర్ధనం.


''పేలు చూసేదా సార్?'' అమాయకంగా అడిగింది స్టెనో స్టెల్లా.

''నేను గోక్కుంది అందుక్కాదు. ఐడియా రాక'' అన్నాడు బలవర్ధనం.

''మీ ప్రాబ్లం ఏంటి సార్?'' తెలిసే అడిగింది స్టెల్లా.

''బంగారం కిరీటం. ఫైగా మిస్ దక్షిణాఫ్రికా






చేతుల మీదుగా... ఆ సీన్‌ని విజువలైజ్ చేస్కొంటేనే బాడీ షేకయి హీటవుతుంది'' అంటూనే...

''అయినా ఇదేం దిక్కుమాలిన పోటీ...'' తనలో తాను గొణుక్కున్నాడు బాస్ బలవర్ధనం.

'' ఏ పుట్టలో ఏ స్నేకుందో... ఏ పోటీలో ఏ మర్మముందో... అంతా విష్ణుమాయ కాబోలు సర్'' అంది స్టెల్లా.

''అప్పుడే బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్న తథాస్తు దేవతలు బ్రేవ్ మన్నారు. ఆ పోటీ పెట్టిన విరజను బ్రేవో '' అంటూ ఆశీర్వదించారు.

***

రోడ్డు మీదకు వచ్చిన బాస్ బలవర్ధనం షాక య్యాడు. ఎప్పుడూ కామెడీగా అడుక్కునే ముష్టి క్లయింట్ ఏడుస్తూ... ''దానం చేయండహో'' అని ఏడున్నొక్క రాగంతో అడుక్కుంటున్నాడు. టీ బడ్డీ వాడు టీ గ్లాసులో ఒంపుతూ ఏడుస్తున్నాడు.

కారు డోర్ తీసిన డ్రైవర్ నోట్లో కర్చీఫ్ కుక్కుకుని ఏడుస్తున్నాడు.

''వాట్ హాపెండూ... మీ వాళ్లెవరైనా పోయారా? నువ్వెళ్లు... నేను డ్రైవ్ చేసుకుంటూ వెళ్తాలే...'' అన్నాడు బాస్ బలవర్ధనం ఓదారుస్తున్న ఎక్స్‌ప్రెషన్ ఇచ్చి..

''ఎవ్వరూ పోలేదు సార్... జనవరి 6న నేనే ఆకాంక్ష ఆడిటోరియంకు వెళ్లాలి. ఆ ఒక్కరోజూ వా... సెలవిస్తే వా.... చాలు సార్ వా.....'' అన్నాడు.

అప్పుడర్థమైంది సీన్. కోపంగా డ్రైవర్ వంక చూసి ఏంటి నాకు కాంపిటీషనా? రేపట్నుంచి నువ్వు నా కారుకు కాదు బైక్‌కి డ్రైవర్‌వి... నిన్ను రివర్షన్‌లోకి పంపిస్తున్నా'' కోపంగా హుంకరించాడు. బలవర్ధనం.

కట్ చేస్తే...

***

కేదారి ఆఫీసుకి రెండురోజులు లీవ్ పెట్టాడు ఏడ్వడం కోసం... ఏడ్వడం ప్రాక్టీసు చేయడం కోసం... అటెండర్ మణి అదేపనిగా టీవీలో ఏడుపు సీరియల్స్ చూస్తున్నాడు. అవి చూస్తుంటే కామెడీ తన్నుకొచ్చేస్తోంది. ఏడుపు గింజుకుంటూ వెనక్కి వెళ్లిపోతోంది.

క్యాషియర్ కన్నన్ ముప్పయి రోజుల్లో ఏడ్వడం ఎలా? అన్న పుస్తకాలు మార్కెట్‌లో దొరుకుతాయేమోనని ట్రయ్ చేస్తున్నాడు. కొందరు రచయితలైతే ఏకంగా ''ముప్పయి రోజుల్లో ఏడ్వడం ఎలా?'' అన్న పుస్తకాన్ని ఎలా రాయాలా? అని తర్జనభర్జనలు పడుతున్నారు. అలాంటి పుస్తకాలు ఏ భాషలోనైనా వచ్చాయేమోనని... వస్తే గిస్తే జిరాక్స్ తీసియొచ్చుని ప్లాన్ చేస్తున్నారు. ష్ట్...నో ఛాన్స్....

అసలిట్లాంటి ''కమాన్ ఏడుద్దాం రండి ఐడియానే న్యూ పుస్తకాలు వచ్చే ఛాన్సుందా? ఉంటే గింటే... ఐడియా వచ్చినోడికే ఆల్‌రైట్స్ రిజర్వ్‌డ్ కదా'' అనుకొని ఏడ్చారు.

***

టీవీ ఛానెల్స్‌కు లంచ్, డిన్నర్‌లు అవసరం లేకుండా పోయాయి. ఈ వార్తే వాళ్లకు బోల్డు ఫుడ్... కెమెరాలను భుజం మీద మోస్తూ సిటీ అంతా తిరిగేస్తున్నారు. పత్రికల వాళ్లు బుల్లి కెమెరాలతో, పెన్నులతో పహారా మొదలుపెట్టారు. ఇప్పుడు టీవీ ముందు కూర్చొని సీరియల్స్ చూడ్డం లేదు. స్క్రోలింగ్‌లు... ఫ్లాష్ న్యూస్‌లు చూస్తున్నారు.

సిటీ వాతావరణం మారిపోయింది. ఆ మాటకు వస్తే స్టేట్ ఫేట్ మారిపోయింది. రోడ్డు మీద ఎవరు చూసినా ఏడుస్తూనో... ఏడుపు నటిస్తూనో వెళుతున్నారు.

''పావుకిలో వంకాయలు... అని షాపులోకి వచ్చి ఏడుస్తూ అడిగే కస్టమర్... హలాగే అంటూ ఏడుస్తూ ఇచ్చే కూరగాయల అబ్బి... హోటల్స్, ఆటోస్టాండ్స్, షాప్స్ ఎక్కడ చూసినా హాటెస్ట్... లేటెస్ట్ టాపిక్ ఏడుపే....

'' ఏడుపు ఈజ్ ద సీక్రెట్ ఆఫ్ మై ఎనర్జీ'' అన్న కాప్షన్‌స్ప్రెడ్ అయిపోయింది.

ఈ వార్త ఆ నోటా... ఈ నోటా బిబిసి చెవులకు రిసీవైంది. కమాన్ ఏడుద్దాం రండి.... సెన్సేషన్... హాటెస్ట్.. లేటెస్ట్ టాపికయింది.

మగ పురుషులంతా ఏడ్వడంలో నిమగ్నమయ్యారు. కోచింగ్ సెంటర్లు వీధికి అరడజను చొప్పున మొదలయ్యాయి. కాన్వెంట్లలో పుస్తకాల బరువు ఎలా మోయాలన్న టీచింగ్ కన్నా ''హౌ టూ క్రయ్'' అన్న క్రయ్ థెరపీ మొదలైంది.

***

కేదారి భార్య హ్యాపీగా ఉంది. ఎప్పుడూ తనను ఏడిపించే మొగుడు ఇప్పుడు తననేడిపించే ప్రోగ్రామ్‌ను పోస్ట్‌పోన్ చేసుకొని తనే ఏడుస్తున్నాడు.

అటెండర్ మణి భార్యకూ హేపీనే... రోజూ పీకల్దాక తాగి తనని కొట్టి ఏడిపించే మొగుడు ఇప్పుడు తాగడానికి ఫుల్‌స్టాప్ పెట్టి ఏడుపు ప్రాక్టీసు చేస్తూ తననేమీ ఏడిపించడం లేదు. వీధుల్లో అమ్మాయి

లను ఏడిపించే రోమియోలు, కాలేజీల్లో విద్యార్థినులను ఏడిపించే మనోహరులూ, ఆఫీసుల్లో సబార్డినేట్లను, కొలీగ్స్‌ను లైంగికంగా శాడిస్టిక్‌గా ఏడిపించే బాసాసురులు, ఎవర్నీ ఏడిపించడంలేదు. వాళ్లే ఏడుస్తున్నారు. ఏడుపు ప్రాక్టీసు చేస్తున్నారు.

***

జనవరి 6,

ఆకాంక్ష ఆడిటోరియం ఇసుక వేసినా, వేయకపోయినా రాలనంత జనం... గాలికి కూడా గ్యాప్ లేని జనం. టీవీ ఛానెల్స్, పత్రికల వాళ్లు సరేసరి... 'కమాన్ ఏడుద్దాం రండి' పోటీ ప్రారంభం అయింది. చైనా, రష్యా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ లాంటి దేశాల నుంచి కూడా అభ్యర్థులొచ్చారు.

డయాస్ మీద చిర్నవ్వుతో విరజ....

'ఆహ్వానితులకు, పార్టిసిపెంట్లకు నమస్కారం... ఏడ్వటమంటే ఇతరులను ఏడిపించినంత ఈజీ కాదు. దుఖం లేదా ఆగ్రహం తీవ్రమైన భావోద్వేగం కలిగినప్పుడే మెదడు, కంటికి చెందిన లాకిర్మల్ గ్లాండ్ల (కన్నీటి గ్రంధులు)కి సంకేతం అంది కన్నీరు కారి ఏడుపొచ్చేస్తుంది.

ఆఫ్రికా తెగల వాళ్లు ప్రత్యేకంగా శోకగృహాలు నిర్మించుకొని తమ భావోద్వేగాలను శోకగృహంలో ఏడుపు ద్వారా వ్యక్తం చేస్తారు. అలాంటి ఏడుపు ఎవరు ఎక్కువగా ఏడుస్తారో చూద్దాం. చప్పట్లు... యాంగ్జయిటీ....


'ఆహ్వానితులకు, పార్టిసిపెంట్లకు నమస్కారం... ఏడ్వటమంటే ఇతరులను ఏడిపించినంత ఈజీ కాదు. దుఖం లేదా ఆగ్రహం తీవ్రమైన భావోద్వేగం కలిగినప్పుడే మెదడు, కంటికి చెందిన లాకిర్మల్ గ్లాండ్ల (కన్నీటి గ్రంధులు)కి సంకేతం అంది కన్నీరు కారి ఏడుపొచ్చేస్తుంది. ఆఫ్రికా తెగల వాళ్లు ప్రత్యేకంగా శోకగృహాలు నిర్మించుకొని తమ భావోద్వేగాలను శోకగృహంలో ఏడుపు ద్వారా వ్యక్తం చేస్తారు. అలాంటి ఏడుపు ఎవరు ఎక్కువగా ఏడుస్తారో చూద్దాం. చప్పట్లు... యాంగ్జయిటీ....


***

పోటీ ప్రారంభమైంది. ఒక్కొక్కరు డయాస్ మీదకి వస్తున్నారు. ఏడవలేక వెళ్తన్నారు. ఎవ్వరూ మనస్ఫూర్తిగా వెక్కి వెక్కి ఏడ్వలేకపోతున్నారు. రోమియోలు, బాసాసురులు, పెళ్లాలను హింసించే శాడిస్టులు, చివరికి గెలిపించిన ప్రజలను ఏడిపించిన నాయకులు కూడా ఏడ్వలేకపోయారు.

చివరికి... చివరాఖరికి బలవర్ధనం వచ్చాడు. ఏడ్చాడు. మామూలుగా కాదు శోకరసాన్ని శోకసంద్రంగా మార్చి ఏడ్చాడు. గెలిచాడు. మిస్ దక్షిణాఫ్రికా కిరీటాన్ని నెత్తిన పెట్టబోయింది.

వద్దని వారించాడు. వారిస్తునే బోరున ఏడ్చాడు. ఏడుస్తునే తన భార్యను వేదిక మీదకి పిల్చాడు. గొంతు విప్పాడు. మాట్లాడడం మొదలుపెట్టాడు.

డిసెంబర్ 6న 'కమాన్ ఏడుద్దాం రండి' ప్రకటన పత్రికల్లో వచ్చింది. అప్పటినుంచి జనవరి 6... అంటే ఈ రోజు వరకూ ఏడుపు ప్రాక్టీసు చేస్తూనే ఉన్నాను. ఎన్నో రకాలుగా ఏడ్వడానికి ప్రయత్నం చేశాను. ఎంత ప్రయత్నించినా ఏడుపు రాలేదు. విచిత్రమేమిటంటే ఈ నెల రోజులూ నా భార్య నవ్వుతూ ఉండిపోయింది. ఆఫీసులో లేడీ స్టాఫ్ హ్యాపీగా ఉండిపోయారు.

ఈ పోటీలో ఎలాగైనా గెలవాలనే పట్టుదల. అందుకే రాత్రి నా భార్య ఒడిలో తలపెట్టి దీనంగా అడిగాను. ఏడుపు రహస్యం చెప్పమని. అందుకు నా భార్య ఏం చెప్పిందో తెలుసా...!

***

''ఏమండీ మీరు ఇంటికి రాగానే నన్ను తిడతారు. ప్రేమగా దగ్గరికి తీసుకోరు. దాంతో నా మనసుకు విపరీతమైన బాధకలుగుతుంది. గుండె బరువెక్కుతోంది. ఏడుపు తన్నుకొస్తుంది. నా మొహంలో ఏడుపు. నా జీవితంలో విషాదం కనిపిస్తుంది. మీ ఆఫీసులో కూడా అంతే... కానీ మీరు తెచ్చిపెట్టుకున్న ఏడుపు కోసం ట్రయ్ చేస్తున్నారు. అందుకే మాలా బాధతో ఏడ్వలేకపోతున్నారు. బాధని అనుభవించి దుఃఖాన్ని ప్రకటించలేకపోతున్నారు....'' అని చెప్పింది. అప్పుడు నిజంగా నాలో వేదన మొదలైంది. బహుశా ఈ నిజాన్ని ఈ విషాద వాస్తవాన్ని ప్రపంచానికి తెలియజెప్పడం కోసమే ఈ పోటీ పెట్టారేమో... అనిపించింది. నిజమైన వేదన ఏడుపు. దీని వెనుక ఎంతటి విషాదం ఉందో నాకు అర్థమైంది.

ఒక విధంగా నేను గెలిచి ఓడాను. అందుకే ఈ బహుమతికి నేను అనర్హుడిని. ఈ రోజు నుంచి నేనూ ఏడవను. ఇతరులను నా ప్రవర్తనతో ఏడిపించను. నిజమైన ఏడుపును అనుభవించాను. ఇది ఈ ప్రపంచానికి గుణపాఠం కావాలి. ఏడుస్తూ బలవర్ధనం డయాస్ దిగుతుంటే జనం ఏడ్చారు. మనస్ఫూర్తిగా...ప్రాయశ్చిత్తంగా....పరివర్తనతో... విరజ నవ్వుకుంది. అంతా విష్ణుమాయ అనుకొంది. జనం ఆలోచించారు. ఏడిపించడాన్ని తరిమికొట్టారు. నవ్వును ఆహ్వానిస్తూ ఆదరించారు. సర్వేజనో నవ్వించే వాళ్లంతా సుఖినోభవంతు....

(ఏడవడం ఎంత కష్టమో ఏడిపించడం ఎంత అమానుషమో... నవ్విస్తూ చెప్పాలనే ప్రయత్నమే ''కమాన్ ఏడుద్దాం రండి'')

★


కాస్మటిక్ దంతవైద్యం




"పై ఫోటోలో చూశారా? వంకరపళ్ళతో ఎంత వికారంగా ఉన్నానో! అందుకే స్మైల్ డిజైనింగ్ చేయించుకున్నా. క్రింది ఫోటోలో చూడండి, కేవలం మూడు సిట్టింగులలో నన్ను ఎంత అందంగా మార్చేశారో!!"




స్పెషలిస్ట్ కామెంట్....

★ వంకరపళ్ళు చిరునవ్వును పాడుచేస్తాయి. నోరు తెరచి నవ్వగానే వికారంగా కనిపిస్తాయి.
★ వీటి వల్ల పెదవి ఆకారం కూడా మారి హెచ్చుతగ్గులుగా కనిపిస్తుంది.
★ వంకర పళ్ళున్న వారిలో చిగుళ్ళ జబ్బు లెక్కువ. చాలా మందిలో నోటి దుర్వాసన ఓ కంప్లైంట్!
★ ఈ వంకర పళ్ళను రెండు మూడు సిటింగుల్లోనే సరిచేయగల టెక్నాలజీ, స్పెషలిస్ట్‌లు మా వద్ద ఉన్నారు.

పార్థ దంతవైద్యశాల

స్కిల్ స్పెక్ట్రం కాంప్లెక్స్, టి.టి.డి. కళ్యాణ మండపం ప్రక్కన, లిబర్టీ సెంటర్, హిమయత్ నగర్, హైదరాబాదు, ఫోన్:040-55991010, 23222200

ఆర్.టి.సి. బస్టాండ్ వెనుక, శ్రీనివాసం కాంప్లెక్స్ ఎదురుగా, పెద్దకాపు లేఔట్, తిరుపతి
ఫోన్:0877-2250555, 2250105

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు మరియు రిటైరయిన వారి దంత చికిత్సల బిల్లులు రీఇంబర్స్‌మెంట్ చేయబడుతాయి. కేవలం గుర్తింపు ఉన్న వైద్యశాలలో చికిత్స చేసుకున్నప్పుడు!! అలా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొంది, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకే చికిత్స అందిస్తున్న వైద్యశాల 'పార్థ'